సాక్షి
విశాఖపట్నం

ఆదివారం । 5 । మార్చి । 2023



న్యాయవిజ్ఞానం అవసరం
మహిళా సాధికారతకు న్యాయవిజ్ఞానం అవసరమని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపీ అన్నారు. 8లో



కమనీయం.. రమణీయం
ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణం శనివారం వేకువజాము వరకు కనువిందుగా సాగింది. 8లో



రాష్ట్రాభివృద్ధికి సహకారం
రాష్ట్ర పర్యాటక రంగాభివృద్ధికి కేంద్రం అవసరమైన ఆర్థిక చేయూత అందిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 8లో

పెట్టుబడుల సాధనలో
విశాఖ.. విజేత

- బహుళ ప్రాజెక్టులకు కేంద్రంగా వైజాగ్
- రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వలు సంస్థల ఎంవోయూలు
- విజయవంతంగా ముగిసిన జీఐఎస్



వివిధ పరిశ్రమలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సీఎం వైఎస్ జగన్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సర్బానంద సోనోవాల్, రాష్ట్ర మంత్రులు బుగ్గన, అమర్‌నాథ్

సాక్షి, విశాఖపట్నం: పెట్టుబడిదారుల సాధనలో సాగరనగరి సఫలీకృతమైంది. బహుళ ప్రాజెక్టుల కేంద్రంగా విశాఖకు పట్టం కడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ సాక్షిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్థికాభివృద్ధికి కొత్తదారులు ఆవిష్కృతం చేశా రు. దీంతో ఆర్థిక రాజధానికి ఆశల తోరణం కడుతూ.. పెట్టుబడులు ప్రవాహంలా వెల్లువెత్తాయి. రెండో రోజూ అదే జోరుతో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడులతో ఉమ్మడి విశాఖ సరికొత్త కళను సంతరించుకుంది.

అంతర్జాతీయ వాణిజ్య రంగాన్ని శాసిస్తున్న దిగ్గజ పారిశ్రామికవేత్తల రాకతో రెండు రోజుల పాటు విశాఖలో పండగ వాతావరణం నెలకొంది. 25 దేశాల నుంచి 46 మందికిపైగా రాయబారులు హాజరవ్వగా.. 45 దేశాలకు చెందిన ప్రతినిధులు రెండు రోజులపాటు సాగర నగరిలో సందడి చేశారు. దక్షిణ భారతదేశంలో కొన్నేళ్లుగా వివిధ నగరాల్లో నిర్వహించిన వాణిజ్య సదస్సులకు సైతం హాజరుకాని దిగ్గజ పారిశ్రామికవేత్తలంతా.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానంతో విశాఖలో అడుగు పెట్టారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్ ద్వారా పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను.. విభిన్న ప్రాజెక్టులకు సిటీ ఆఫ్ డెస్టినేషన్‌గా విశాఖను నిలబెట్టారు. రెండు రోజుల్లో రూ.13.41లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు జరగ్గా.. ఇందులో లక్షన్నర కోట్ల రూపాయల ప్రాజెక్టులు విశాఖలో కార్యరూపం దాల్చనున్నాయి. తద్వారా వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడులు

రెండు రోజుల పాటు నిర్వహించిన జీఐఎస్‌లో దిగ్గజ



సదస్సుకు హాజరైన ప్రజాప్రతినిధులు

పారిశ్రామిక సంస్థలు రాష్ట్రంలోనే అతిపెద్ద నగరమైన విశాఖతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించాయి. తొలి రోజున రూ.1.25 లక్షల కోట్లు పెట్టుబడులు రాగా.. రెండో రోజున మరో రూ.25 వేల కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు ప్రాథమికంగా గణించారు. ప్రాజెక్టుల విభజన, భూముల కేటాయింపు తదితర ప్రక్రియ పూర్తయిన తర్వాత విశాఖ జిల్లాకు వచ్చిన అసలు పెట్టుబడుల లెక్కలు ప్రకటిస్తామని ప్రభుత్వాధికారులు స్పష్టం చేశారు. మొదటి రోజున ఒబెరాయ్, ఎన్‌టీపీసీ తదితర సంస్థలు ఎంవోయూలు చేసుకోగా.. రెండో రోజున పల్సస్, తాజ్‌గ్రూప్, హెచ్‌పీసీఎల్ మొదలైన సంస్థలు విశాఖ వైపు అడుగులు వేశాయి. ఈ ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయితే లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.

నాలుగు ప్రాజెక్టులు ప్రారంభం

సదస్సు ప్రాంగణం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 14 ప్రాజెక్టుల కార్యకలాపాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో నాలుగు సంస్థలు ఉమ్మడి విశాఖలో ఉండటం విశేషం. అచ్యుతాపురం సెజ్‌లో రూ.460 కోట్ల పెట్టుబడితో లారస్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. దీని ద్వారా 1,200 మందికి ఉపాధి లభించింది. అచ్యుతాపురం సెజ్‌లోనే బల్క్ డ్రగ్‌కు సంబంధించి అమరాలైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యకలాపాలను సీఎం జగన్ ప్రారంభించారు. రూ.60 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ సంస్థ ద్వారా 190 మందికి ఉపాధి కల్పించారు. సెరామిక్, పాలిమరిక్ తదితర హైవోల్టేజ్ ఇన్సులేటర్స్ తయారు చేసే ప్రాజెక్టును రూ.174 కోట్లతో విస్‌విస్ స్పెషాలిటీ ఇన్సులేటర్స్ లిమిటెడ్ నిర్మించింది. దీని ద్వారా 500 మందికి ఉపాధి అవకాశాలు దక్కాయి. అనకాపల్లిలో రూ.200కోట్లతో ఏవోవీ అగ్రో ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన మీట్ ప్రాసెసింగ్ సంస్థను సీఎం ప్రారంభించారు. ఈ కంపెనీ ద్వారా 1000 మందికి ఉపాధి అవకాశాలు దక్కాయి. మొత్తంగా రెండు రోజుల పాటు జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో విశాఖపట్నం ప్రధాన పాత్ర పోషించిందంటూ దిగ్గజ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ సంస్థలు ప్రశంసల జల్లు కురిపించాయి.



సదస్సుకు వస్తున్న ప్రతినిధులు



మేనేజ్‌మెంట్ విద్యార్థుల సెల్ఫీ



సదస్సుకు వస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు



సదస్సు ప్రాంగణంలో విదేశీ విద్యార్థుల సందడి



సదస్సుకు వస్తున్న వివిధ కంపెనీల ప్రతినిధులు

జీ-20లో మళ్లీ కలుద్దాం

ఆత్మీయ అతిథులకు నమస్సుమాంజలి..

నన్ను ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేసిన 45 దేశాలు.. 100 మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలు.. 14 వేల మంది ప్రతినిధులందరికీ వందనాలు. డైనమిక్ లీడర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో పరిపాలన రాజధానిగా అడుగులు వేస్తున్న నా ఒడికి చేరుకున్న మీ అందరికీ ఆత్మీయ ఆతిథ్యం అందించాను. ఆంధ్రా వంటకాల రుచులు చూపించాను. నా ప్రజల ప్రేమను పరిచయం చేశాను. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు హాజరైన మీ అందరికీ మరిచిపోలేని జ్ఞాపకాలను మూటగట్టి మీ వెంట పంపిస్తున్నాను. కోవిడ్ తర్వాత కొత్త ఊపిరి పోసుకుంటున్న మా రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతూ.. ఆర్థిక భరోసా అందించినందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో ఎప్పుడూ చూడని దిగ్గజ పారిశ్రామికవేత్తలు తరలిరావడం అపురూప కానుకగా భావిస్తున్నా. టూరిజం ప్రాజెక్టులు, రెస్టారెంట్లు, హోటళ్లు, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్, పునరుత్పాదక ఇంధన వనరులు.. ఇలా విభిన్న రంగాల్లో భిన్నమైన ప్రాజెక్టులను ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల యాజమాన్యాలకు ఇక్కడ ప్రజలంతా రుణపడి ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన జీఐఎస్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించే జీ-20 సదస్సుకు మీరంతా వస్తున్నట్లు తెలిసింది. జీ-20కి వచ్చే అతిథులందరినీ మరింత ప్రేమతో అక్కున చేర్చుకునేందుకు ఇప్పటి నుంచే ముస్తాబవుతా. మీ అందరి కోసం 28వ తేదీన నా ప్రజలందరితో కలిసి ఎదురుచూస్తుంటా.!

బై..బై..
మీ.. విశాఖ నగరం

- కరుకోల గోపీ కిశోర్ రాజా,
సాక్షి, విశాఖపట్నం

సీఎం వైఎస్ జగన్‌కు ఘన వీడ్కోలు

సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర మంత్రులు, అధికారులు ఘన వీడ్కోలు పలికారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 ముగిసిన అనంతరం శనివారం మధ్యాహ్నం 1.10గంటలకు విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఆయన గన్నవరం బయలుదేరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తదితరులు ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికారు.



పీవీ సింధుకు స్వాగతం పలుకుతున్న మంత్రి విడదల రజని

న్యూస్‌రీల్

బీసీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలు

సింహాచలం: జిల్లాలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఆసక్తి, అర్హులైన విద్యార్థుల నుంచి ఈ నెల 5 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు జిల్లా కన్వీనర్, సింహాచలం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.సత్యారావు ఓ ప్రకటనలో తెలిపారు. సింహాచలం, పెద్దనరవ బాలుర పాఠశాలలు, అన్నవరం(అమృతపురం)లోని బాలికల పాఠశాలల్లో ప్రవేశాలకు బీసీ, ఎస్టీ, ఎస్సీ, ఈబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బీసీ, ఈబీసీ, ఇతర విద్యార్థులు 2012 సెప్టెంబర్ 1 నుంచి 2014 ఆగస్టు 31, ఎస్టీ, ఎస్సీ విద్యార్థులు 2010 అక్టోబర్ 1 నుంచి 2014 ఆగస్టు 31 మంది మధ్య జన్మించి ఉండాలి. దరఖాస్తుకు https://www.mjpapbcwr. in/ను సందర్శించాలి. మరిన్ని వివరాలకు 80748 56063, 92993 50624లో సంప్రదించవచ్చు.

మహిళా సాంస్కృతిక నృత్య వేడుక నేడు

మద్దిలపాలెం: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో మహిళా సాంస్కృతిక నృత్య వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు కల్చరల్ అండ్ ఆర్ట్స్ ప్రమోషన్ సొసైటీ (క్యాప్స్) సంస్థ సన్నాహాలు చేస్తోంది. ప్రముఖ నృత్య కళాకారిణులు కిరణ్మయి బోనాల, డాక్టర్ మోనిషా దేవి గోస్వామి, హాంగ్‌కాంగ్ కు చెందిన రూపాకిరణ్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌కు చెందిన రేష్మి పథియాత్ నృత్య ప్రదర్శనలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 14మంది విశిష్ట మహిళలను నాట్య, స్వర శక్తి పురస్కారాలతో సత్కరించనున్నట్లు చెప్పారు. న్యూఢిల్లీకి చెందిన ప్రఖ్యాత ఒడిస్సీ నృత్య కళాకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గీతా మాలిక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ పురస్కారాలను అందజేస్తారని పేర్కొన్నారు.

గ్రేహౌండ్స్‌లో డీజీపీ పర్యటన

కొమ్మాది: రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి తిమ్మాపురంలోని గ్రేహౌండ్స్‌ను శనివారం పరిశీలించారు. ఇక్కడ సుమారు 30 నిమిషాల పాటు ఉన్నతాధికారులతో పలు విషయాలపై చర్చించారు.

ఐటీ నుంచి ఈవీ వరకు..

- జీఐఎస్‌లో ఆకట్టుకున్న ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రోబోలు
- రాష్ట్రంలో ఉన్న వనరులు, సదుపాయాలను వివరిస్తూ స్టాల్స్ ఏర్పాటు
- అబ్బురపరిచిన కొత్త పోర్టులు, పవర్ ప్రాజెక్టుల నమూనాలు
- ప్రదర్శనలో రక్షణ రంగానికి చెందిన యుద్ధ విమానాలు, ట్యాంకులు, రాకెట్లు

దొండపర్తి(విశాఖ దక్షిణ): హాయ్ సీత.. హౌ ఆర్ యూ అంటే అరకు కాఫీ చరిత్ర మొత్తం చెప్పేసే రోబో.. యుద్ధ క్షేత్రాల్లో శత్రుదేశాలపై విరుచుకుపడే యుద్ధ విమానాలు.. రాష్ట్ర దశ దిశను మార్చేసే పోర్టులు.. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికతతో భవిష్యత్తు అవసరాల కోసం ఏర్పాటయ్యే హైడ్రోజన్, అమ్మోనియో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లు.. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల చేతివృత్తిదారుల నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్న హస్తకళలు.. ఇలా ఒకటేమి.. రాష్ట్రంలో ఉన్న వనరుల నుంచి రాష్ట్రానికి వస్తున్న ప్రాజెక్టులు వరకు.. భారీ పరిశ్రమల ఉత్పత్తుల నుంచి స్టార్టప్ సంస్థల వినూత్న ఆవిష్కరణల వరకు.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రికల్ వెహికల్స్ వరకు అన్ని రంగాలకు చెందిన స్టాల్స్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో ప్రతీ ఒక్కరినీ సమ్మోహనపరిచాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 3, 4 తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించింది. ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ప్రధాన ఆడిటోరియంలో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు జరుగుతుంటే.. మరోపక్క ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో సైతం చిన్న చిన్న వ్యాపార ఒప్పందాలు జరగడం గమనార్హం. రాష్ట్రంలో రాబోయే పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులపై సందర్శకులకు వివరించేందుకు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటవగా.. మరికొంత మందికి సరికొత్త ఆవిష్కరణలను మార్కెట్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దీంతో ఈ ప్రదర్శన సందర్శకులతో కిటకిటలాడింది.

ప్రత్యేక ఆకర్షణగా రోబోలు




ఒక రోబో కాఫీ చరిత్ర మొత్తాన్ని వల్లెవేస్తుంది. మరో రోబో విద్యార్థులకు పాఠాలు బోధిస్తుంది. ఇంకో రోబో హోటల్‌లో కస్టమర్లకు సర్వింగ్ చేస్తుంది. చిన్న స్టార్టప్‌గా ప్రారంభమైన రోబోకప్లర్ సంస్థ ఆవిష్కరణల నుంచి ఈ రోబోలు రూపుదిద్దుకున్నాయి. విశాఖ ఇన్నోవేషన్ హబ్‌లో ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈ సంస్థ సౌదీ దేశానికి చెందిన వారికి పాఠాలు చెప్పే సెమీ కండక్టర్ ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ విత్ ఆటోమేషన్‌తో పని చేసే 15 రోబోలు అందించే స్థాయి ఎదిగింది. ప్రభుత్వ సహకారంతో స్టార్టప్ సంస్థ నుంచి ఎంఎస్ఎంఈగా ఎదుగుతోంది. ఈ సంస్థ రూపొందించిన సీత అనే రోబో త్వరలో అరకు కాఫీ మ్యూజియంలో సందడి చేయనుంది. ప్రభుత్వం చేయూతతో స్టార్టప్ నుంచి ఎంఎస్ఎంఈగా సంస్థ ఎదుగుతోందని, ఆనందపురం ఏపీఐఐసీలో రోబోకప్లర్ సంస్థ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు రోబోకప్లర్ ఫౌండర్ ప్రవీణ్ మళ్ల తెలిపారు.

గ్రీన్‌కో హైడ్రోజన్ పవర్ ప్లాంట్



వైఎస్ఆర్ కడప జిల్లాలో రూ.8.8 వేల కోట్లతో చేపట్టే జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌ప్లాంట్, గ్రీన్‌కో పునరుత్పాదక పవర్ ప్రాజెక్టులు, ఏపీలో అభివృద్ధి చేస్తున్న మూడు కారిడార్ల నమూనాలను సందర్శనలో ఉంచారు. వీటితో పాటు యుద్ధాల్లో ప్రయోగించే రాకెట్లు.. యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్‌లను తుత్తునీయలు చేసే టార్పెడోలు, అన్ని రకాల రైఫిల్స్‌కు వినియోగించే బుల్లెట్లు, వివిధ రకాల డ్రోన్లు ఇలా అనేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.

కొలువుతీరిన యుద్ధవిమానాలు



భారత ఆర్మీ, నావికాదళం, వాయుసేనలో కీలకంగా ఉన్న యుద్ధ విమానాల నమూనాలు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్టాల్‌లో కొలువుతీరాయి. కథన రంగంలో శత్రుదేశాలపై విరుచుకుపడే అడ్వాన్స్‌డ్ లైట్ హెలీకాప్టర్ రుద్ర, తేజస్, మల్టీ లాంగ్ రేంజ్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ సుఖోయ్-30 ఎంకేఎల్, లైట్ యుటిలిటీ హెలీకాప్టర్, డార్నియర్ నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దీంతో ప్రదర్శనకు వచ్చిన వారంతా వీటితో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. అలాగే ఆ స్టాల్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరికీ అక్కడ ఏరోనాటిక్స్ సంస్థ అధికారులు ఆయా యుద్ధ విమానాల విశిష్టతలను వివరిస్తూ యుద్ధక్షేత్రంలో వాటి పాత్రను తెలియజేశారు.

పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులు



రాష్ట్రంలో కొత్తగా రామాయపట్నం పోర్టు, మచిలీపట్నం పోర్టు, భావనపాడు పోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశంలోనే రెండో అత్యధిక తీర ప్రాంతం గల ఏపీలో కొత్త పోర్టులు ఆవిర్భవించనున్నాయి. రామాయపట్నం, మచిలీపట్నం, భావనపాడు పోర్టుల నమూనాలను అందరినీ ఆకట్టుకున్నాయి. నాలుగేసి బెర్తులతో నిర్మిస్తున్న వీటి నమూనాలు ఏరియల్ వ్యూలో నిజంగానే పోర్టులను చూస్తున్న ఫీల్ కలిగించాయి. వీటి ద్వారా సుమారు 3 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, రామాయపట్నం పోర్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులు కూడా వచ్చినట్లు ప్రాజెక్ట్ మేనేజర్ దొరబాబు సందర్శకులకు వివరించారు

స్టార్టప్‌ల సరికొత్త ఆవిష్కరణలు

ఫెదర్ టచ్, వాయిస్ కంట్రోల్, ఐఆర్ రిమోట్ కంట్రోల్, గృహావసరాలకు అనువైన సాంకేతిక ఉపకరణాలు, రోబోటిక్ పరికరాలు ఇలా అనేక ఆవిష్కరణలు ప్రదర్శనలో అందరినీ అబ్బురపరిచాయి. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ హబ్ నుంచి స్టార్టప్ సంస్థలు రూపొందించిన ఆవిష్కరణలను చూసిన వారంతా మంత్రముగ్ధులయ్యారు. వీరి నైపుణ్యంతో రూపుదిద్దుకున్న సాంకేతికతను, ఉపకరణాలను కొనుగోలు చేసేందుకు సందర్శకులు ఆరా తీశారు.

ఈవీల జోరు..



పెట్రోల్, డీజిల్ ధరలు మండిపోతుండడంతో ప్రస్తుతం అందరూ ఎలక్ట్రికల్ వాహనాలపైనే ఆసక్తి చూపిస్తున్నారు. కాలుష్య నియంత్రణపై దృష్టి సారించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈవీలను విస్తృతంగా ప్రోత్సహిస్తున్నాయి. భవిష్యత్తులో ఈవీల హవా ఎక్కువగా ఉండనుంది. దీంతో ప్రదర్శనలో ఉంచిన ఈవీ వాహనాలపై సందర్శకులు ఆసక్తి కనబరిచారు. అధికారికంగా మార్కెట్‌లోకి అడుగుపెట్టని కియో ఈవీ కార్ నుంచి అనేక ఈవీ ద్విచక్రవాహనాల వరకు ప్రదర్శనలో కొలువుదీరాయి. విశాఖ కేంద్రంగా ద్విచక్ర ఈవీ వాహనాలను ఉత్పత్తి చేస్తున్న రోయల్ ఈవీ సంస్థ కూడా ఇందులో స్టాల్ ఏర్పాటు చేసింది. విభిన్న మోడళ్లలో రూ.60 వేల నుంచి రూ.97 వేలు వరకు లభిస్తున్నాయని సంస్థ సీఈఓ విశ్వనాథ్ తెలిపారు.

కళ్లకు కట్టినట్లు షిప్ డిజైన్లు

హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రదర్శన సందర్శకుల దృష్టిని ఆకర్షించింది. నౌక నిర్మాణం నుంచి వాటి డిజైన్లు, ఫీచర్లు, మెటీరియల్స్ ఇలా అన్నింటినీ ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా స్టాల్‌లో పొందుపర్చారు. ఒకవైపు నమూనాలతో పాటు వృత్తి విద్యను అభ్యసించే విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి, అవగాహన కోసం ప్రత్యేకంగా షిప్ డిజైనింగ్‌పై బ్రోచర్లు అందుబాటులో ఉంచారు. అలాగే అక్కడ సిబ్బంది సందర్శనకు వచ్చే వారి సందేహాలను నివృత్తి చేశారు.

కమనీయం.. రమణీయం..

నక్కపల్లి: కల్యాణ కాంతులతో ఉపమాక కనువిందు చేసింది. కమనీయ శోభతో కళకళలాడింది. కోనేటిరాయుడి వార్షిక తిరుకల్యాణం టీటీడీ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. ఏటా పాల్గుణ శుద్ధ ఏకాదశి నాడు జరిగే ఈ కల్యాణోత్సవంలో కన్యావరుణ సంవాదాన్ని ప్రధానంగా పేర్కొంటారు. శుక్రవారం అర్ధరాత్రి ఉపమాకకు చెందిన సింహాద్రాచార్యుల ఇంటి వద్ద స్వర్ణాలంకరణ భూషితుడైన వేంకటేశ్వరస్వామిని ఇత్తడి గరుడ వాహనంపైన, పట్టువస్త్రాలు బంగారు ఆభరణాలతో ముస్తాబైన శ్రీదేవి, భూదేవిని శేష వాహనంపైన ఎదురెదురుగా ఉంచి, పెళ్లి మాటల తంతును నిర్వహించారు. ఉభయనాంచారులతో కూడిన స్వామివారికి రథోత్సవం నిర్వహించారు.



శనివారం రాత్రి స్వామి వారికి హంస వాహనంపై తిరువీధి సేవ

సరికొత్త జేసీబీ ఎన్‌ఎక్స్‌టీ 225 ఎల్‌సీఎం ఆవిష్కరణ



జేసీబీని ఆవిష్కరిస్తున్న వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిశోర్

బీచ్‌రోడ్డు: జేసీబీ ఇండియా సరికొత్త జేసీబీ ఎన్‌ఎక్స్‌టీ 225 ఎల్‌సీఎం ఎక్స్‌కవేటర్ మిషన్‌ను ఆంధ్రప్రదేశ్ మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ సందర్భంగా నూతన జేసీబీని వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిశోర్ నగరంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ మెషిన్‌లో సరికొత్త కమ్మిన్స్ మెకానికల్ టెక్నాలజీ ఇంజిన్‌ను పొందుపరిచారన్నారు. అత్యుత్తమ మైలేజ్, 10 శాతం అధిక ప్రొడక్టివిటీ, నిర్వహణపై ఏడాదికి 15 శాతం ఆదా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రీజినల్ ప్రొడక్ట్ అండ్ మార్కెటింగ్ హెడ్ మంజుల్ పాండే, రీజినల్ సేల్స్ మేనేజర్ డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకారం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

బీచ్‌రోడ్డు : ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగాభివృద్ధికి కేంద్రం అవసరమైన ఆర్థిక చేయూత అందిస్తుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా భారత్ దర్శన్ పథకంలో అరకు, లంబసింగి అభివృద్ధికి రూ.75 కోట్లు మంజూరు చేశామన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న మాధవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత ఆరేళ్లలో కేవలం ఉత్తరాంధ్రకే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మాధవ్ తన సేవలు అందించారని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాజకీయ నాయకులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాధవ్, బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు న్యాయవిజ్ఞానం అవసరం

విశాఖలీగల్: మహిళా సాధికారతకు న్యాయవిజ్ఞానం అవసరమని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తున్న నేపథ్యంలో న్యాయ విజ్ఞానం కూడా కావాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ న్యాయ సేవా ప్రాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్, జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలను న్యాయమూర్తి శనివారం ప్రారంభించారు. ఈ నెల 11వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. జిల్లావ్యాప్తంగా సమాంతర న్యాయసహాయకులు, సేవా సంఘాలు, ఆశ వర్కర్లు ప్యానల్ న్యాయవాదుల సహాయంతో మహిళా చట్టాలపై కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. పలు చట్టాలను వివరించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ కార్యదర్శి కె.కె.వి.బులికృష్ణ, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షురాలు బి.లత తదితరులు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ Degree Admissions in AU/Nagarjuna Govt. University Eligible for all Jobs. BA, B.Com, B.Sc, BBA, BLiSc, M.A, M.Com, MBA, M.Tech, MSW Courses. Ph : 76720 08595, 79972 96796 [V- 776759]

HOME TUTIONS

■ S.S.Home Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3987]

Real Estate

■ పెందుర్తి to Aruku Road కొత్తవలస దగ్గరలో Gold Star Jn. నందు ఎర్ర చందనం మొక్కలతో పామ్ ల్యాండ్ 100 గజాలు 4 Laks only. Spot Reg. Neg. ఫోన్: 70959 29039 [V-3642]

BUILDING & CONSTRUCTIONS

■ మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ళ బోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్ పుట్టి అన్నింటితో కలిపి. ఫోన్: 97055 85003 [V-5628]

CONSTRUCTION & INTERIOR DESIGN

■ మీకున్న స్థలంలో ఇల్లు, విల్లా, డుప్లెక్స్ బిల్డింగ్స్ GVMC ప్లాన్ అప్రూవల్‌తో కట్టించి & ఇంటీరియల్ డిజైన్, Modular కిచెన్ చేసి ఇవ్వబడును. ఫోన్: 96424 06518 [V- 775050]

FLAT FOR SALE

■ 1080 Sft, New 2 BHK, N & S/F Flats Behind Spencers Near 'D'Mart, Srinagar, Gajuwaka, for sale. Ready to occupy. Ph : 90102 77992 [V- 1725]

■ 2 BHK 950 Sft Flat for Sale, TR Residency, 1st Floor Flat No.102, NGGO's Colony, Akkayyapalem. Ph : 88975 40665 [V- 775211]

■ 2 Bed Room 1050 Sft. North Facing, Nr. Sri Kanya Theatre, Railway New Colony, Visakhapatnam. No Brokers Only Direct Parties. Ph : 97019 33361 [V- 6094]

■ 1375 Sft, 3 BHK, S/F, 5 Yrs Flat for sale with C/P & Wood Work Done @ Pendurty. Ph : 94401 86450 [V- 4135]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10267]

■ చినముషిడివాడ మెయిన్‌రోడ్ దగ్గరలో 167 గజాల్లో 3 ఫ్లోర్ బిల్డింగ్, ఫ్లోర్‌వైజ్ అమ్మబడును. 3BHK, 1500 Sft. N/F డీలక్స్ ఫ్లాట్, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం కలదు. రేటు అక్కపై. ఫోన్: 98667 07382 [V- 614]

■ 2B/R-1030 Sft. N/F Flat with Car parking for sale at Sri Sair Enclave, FF-1, Bharat Gas Lane, Madhavadhara VUDA Colony, Vizag. Ph : 94406 70662 [V- 8349]

■ Ready to move 1000 Sft. DLX Flats E/F, W/F East north corner 60 Feet Road Facing site at Aganampudi with all Amenities. Ph : 77804 59699 [V- 4044]

■ Ready to Occupy : 2BHK, 3BHK Flats in PVR Luxury Avenue Apartments Near Gayatri Engineering College, Astalakshmi Temple Back Side, DRK Raju Layout, Kommadi, Madhurawada. Ph : 89783 33888 [V-10202]

2 & 3 BHK FLATS FOR SALE



In the HEART of the City
PEDDA WALTAIR
VISAKHAPATNAM
GROUND AND FIRST FLOOR FLATS AVAILABLE ONLY
- 10,000 Sft Club House
- Terrace Swimming Pool
- Gym
- Walking Track
- Party Hall with Indoor Dining
- Round the Clock Security with CCTV
- Children's Play Area
- Landscaping Gardens
- Guest Rooms
- Parking in Cellar & Sub-Cellar

LOANS AVAILABLE
"OCCUPANCY CERTIFICATE" RECEIVED FROM GVMC
73825 16799
76749 09606
E-Mail: customers. gayathriestates@gmail.com
Website : www.gayathriestates.com

FLAT FOR SALE
3 BHK 2000 Sft.
Near **NOVATEL HOTEL**
Opp. Century Club,
Beach Garden Apartment
73863 43772

FLATS FOR SALE
MVP Colony, 3 BHK, Each floor single Flat, 2300 Sft. Luxury New Flats, North Facing like Individual House (Flats) with premium specifications at Sector-11, MVP Colony, Visakhapatnam
9491922731
9866122731

■ అక్కయ్యపాలెంలో 2 BHK ఫ్లాట్ రూ.45 లక్షలకే అమ్మకం. E/F, గ్రౌండ్ ఫ్లోర్, 2 వీలర్ పార్కింగ్. దాబిరాజు సూపర్‌మార్కెట్‌కు 300 మీటర్ల దూరంలో. ఫోన్: 88941 99419 [V- 1772]

■ 1300 Sft, 3 BHK, First Floor, West Facing, With Furnished Work, Full Vastu. Lift, Car Parking, Genereter. 80 feet, Novadhaya Road, Madhurawada, VSP. 98499 16066, 90002 81055 [V- 775158]

■ 1100 sft. West flats : Parking + Lift @ Gruhajyothi VUDA, Rajiv Nagar, Kurmannapalem. Ph : 91103 84365, 96667 15373 [V- 6090]

■ Ready to Occupy, 2 BHK 5th Floor, 1150 Sft, North facing with fully Furnished Deluxe Flat with Car parking, 6 yrs. Old, Akkayyapalem, 80 Ft Rd. Ramachandra Nagar. Ph : 93919 56902, 87909 63867 [V- 10255]

■ Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781384]

■ 3BHK HIG Flat #405 on 4th Floor, 1328 Sft. 69Sq.yds with All Amenities In Madhurawada, VSP Cont: Ratnam 9848296909. [H-793458]

■ విశాలాక్షినగర్, బి.వి.కె. స్కూలు దగ్గర వైజాగ్ 1350 చ॥అ॥ 3 BHK ఫ్లాట్ అమ్మకం. సంప్రదించండి ✆ 80746 79369, 79890 04592 [B-941]

FLAT FOR SALE
- Gated Community Premium Deluxe Flats
- Ready to Occupy
- Quality Constructions Approvel by GVMC & VUDA
- 2 BHK 1250 SFT & 3 BHK 1512 SFT E/F 100% Vastu

BOTTAVANIPALEM, MADHURAWADA
70134 09070, 93229 95678

FLATS FOR SALE
1350 sft EAST & WEST facing
@ SEETHANNA GARDENS
near Punjab Hotel Jn.
MADHAVADHARA
contact: **95502 55999**

FLAT FOR SALE
SUJATHA NAGAR
TEACHERS LAYOUT,
2 KM FROM BRTS ROAD
2 BHK-1120 Sft. (4 Yrs Old)
EAST FACING, 3rd FLOOR
WITH FALSE CEILING
Rate @ 33 Lakhs
Ph: 9866029485

FLATS FOR SALE
2 BHK DELUXE
FLATS FOR SALE
ONLY WEST FACING
READY TO OCCUPY
P.M.PALEM, Last Bus Stop.
Ph: 9393 389 389

FLAT FOR SALE
4 BHK 2000 Sft. Duplex Flat and 1000 Sft 2 BHK Flats at Marripalem, FCI Nagar Colony, Near R&B Jn. 3 BHK 1500 Sft East facing Adjacent to MK Senate at P.M.Palem and 2 BHK 900 sft West facing Revallapalem, Bakkannapalem Road. Cont : RAVISASTRY
99896 35405

FOR SALE

■ Swathi lucky township daasulapalem 180sq.yd, bagulavada 200sq.yd 9951012940 [WB-56351]

HOUSE FOR SALE

■ House in 10.75 Cents in North - East corner in Commercial Area, Location : Narsipatnam, Venkunaidupeta - 1st Lane, 1st House. Ph : 93929 39255, 91214 51971 [V- 775214]

■ పెందుర్తి జాత్రదలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ సెల్లారు + హౌస్ (2 BHK) N/F, S/F, 30' రోడ్ హైవేకి 200 మీటర్లు దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 కి.మీ దూరంలో అమ్మకం. ఫోన్: 99493 47651, 85229 04114 [V-10280]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780425]

■ విశాఖపట్నం మురళీనగర్ నందు గల వర్మ కాంప్లెక్స్‌కు 100 మీటర్ల దూరంలో మెయిన్ రోడ్‌కు ఆనుకుని ఉన్న SSP రెసిడెన్సీ నందు Double Bedroom house (1045 Sft.) అమ్మకమునకు కలదు. సంప్ర: 9515218373. [C-789389]

■ Vizianagaram, Vuda Colony, House for Sale, 217Sqyds. Genuine Buyers. Rs 75L. Contact 9869051877/ 9392600339 [H-793461]

LAND FOR SALE

■ 6.32 Acres Commercial Land Suitable for Layouts at Arikathota Jn. NH Facing, Nr. to Ramabhadrapuram. Cont : Whatsapp No. 97042 98889, 77329 55599 [V- 4003]

■ 60 సెంట్లు భూమి అమ్మకం. 10 అడుగుల రోడ్డు, అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, లక్కవరం జంక్షన్‌లో కలదు. ఫోన్: 86395 53662 / 90001 88242 [V- 10273]

తాజా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

DUPLEX VILLA FOR SALE
5 BHK Semi Furnished, 296.33 Sq.Yds. VUDA TARAKARAMA LAYOUT, AT **RUSHIKONDA,** NEAR BEACH, VISAKHAPATNAM.
✆ 9177320786, 8790488800

10 acres FARM LAND
near Marrivalasa (v), Kothakota, Ravikavatam (m)
contains: 150 cashew, 750 Teak, 40 coconut, 500 Palm trees of 24 yrs age
provided watchman room, electrical power connection, well
contact: **77801 56371**

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

■ అచ్యుతాపురం నుండి 2.5 కి.మీ. దూరంలో మడుటూరు రోడ్డులో 80 సెంట్ల భూమి అమ్మకానికి కలదు. సెంటు: 3.50 లక్షలు Cont: ✆ : 99511 55666 [R-5624]

■ 25 సెంట్ల భూమి, 100 ఎర్రచందనం మొక్కలు కలిపి కేవలం రూ. 7.5 లక్షలు మాత్రమే బ్యాంక్‌లోను సౌకర్యం కలదు. సంప్ర : నీలకమల్. సెల్ : 96666 92848, 95739 96391 [L-529]

PLOT FOR SALE

■ 712 Sq.yds inside Layout DTCP On NH-16 in Bhogapuram, Near Nathavalasa Toll (Near Bhogapuram International Airport. Owner : 86185 45423, 95350 16500 [V- 775213]

■ BRTS రోడ్డు దగ్గరలో 133, 135, 220, 267 ఉడా, పంచాయితీ N/W/S Facing బిట్లు కలవు. గోల్డ్ స్టార్ జంక్షన్ దగ్గరలో 100, 200, 167, 267 బిట్లు కలవు. ఫోన్ : 95028 08244 [V- 3679]

■ 107 Sq.yds East Facing Size (24x40) R.H.Colony. Vadlapudi, Near Fish Market, Vizag. Contat : 98491 25474, 98491 64964 [V- 11499]

■ షీలానగర్ హైవే నుండి 4 కి.మీ దూరంలో కేవలం 14,000/- రూ॥ ఇల్లు స్థలములు అమ్మకంనకు కలవు. ఫోన్ : 85550 51919, 85199 33133 [V- 775201]

■ స్టీల్‌ప్లాంట్ - అచ్యుతాపురం రోడ్డులో అప్రూవ్డ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. ఫోన్ : 63004 40267 [V- 776994]

■ విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్డ్ లే అవుట్‌లో 40ft BT రోడ్డు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యాలతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]

■ Vuda Plot for sale. 200 Sq.yds, Legend Peak (West facing), Ramavaram Village, Beside Highway 6 Line Road, Anandapuram, Visakhapatnam. Ph : 97013 33899 [V- 1762]

■ పెందుర్తి - గుర్రమ్మపాలెం హైవేకి 200 Mtsలో VUDA L.P., 80 Ft రోడ్డుతో S/F 289 చ॥గ॥ స్థలం అమ్మకం. ఫోన్ : 92466 26848 [V-2170]

■ 200sft site ready for sale at Prakruthi Sobha Enclave near Boyapalem highway. 9492263081 [HA-9707]

■ Chepalauppad (Sindhu Nagar/ Under Greater Vishakhapatnam Municipal Corporation 220sqyds North facing Plot for sale. Ph: 9424216293, 9030443068 [H-793523]

■ కేవలం 35 లక్షలకే VZM లోకల్ వుడా స్థలంలో ఇల్లు 2BHK, 1200 చ॥అ॥ 150,167,180, 200 గజాలలో, సకల సదుపాయాలతో బ్యాంక్‌లోన్ కలదు. contact: Vzm 8074238718, Vsp 9441004439, Srklm 94929 28854 [S-1201656]

PROPERTY FOR SALE

■ 195 Sq.yards North facing Commercial Vuda Plot on 100 feet double road at Kommadi Junction Madhurawada Con:9849688299 [HA-10336]

శ్రీ శాంతి లే అవుట్
గంట్యాడ (భోగాపురం ఎయిర్‌పోర్ట్) దగ్గరలో 3 1/2 ఎకరాలు కన్వర్షన్ ల్యాండ్, 1 ఎకరం, 2 ఎకరాలు మరియు ప్లాట్‌లు అమ్మకానికి కలవు.
94401 22503

PLOT FOR SALE
Sujathanagar, Subadra gardens
248 sq.yds PLOT
with shed, Dr.No. 4-130/3/2, East : 28, South : 78.6, West : 27.6, North : 82.4
South 33 ft. Road, West 40 ft. Road
contact:
9848482728, 9346826838

PLOT FOR SALE
Sujathanagar, C1 Zone, near Satya Sai Baba Temple
155 sq.yds (28x50)
[G+2 Plan approved PLOT]
South facing, 20 ft. Road
9848482728, 9346826838

కమర్షియల్ స్థలం అమ్మకం

■ MSME గ్రీన్ పార్క్ (Opp) 3 య॥ల కమర్షియల్ స్థలం. S. కోట, బొద్దవారలో 900 య॥ JSW / MSME గ్రీన్ పార్క్ సైట్ (Opp), NH-516E కి ఆనుకొని 3 య॥ల డిజేఫామ్స్ కొబ్బరితోట 4 రోడ్లతో (రిసార్ట్, లే అవుట్, షాపింగ్ కా॥, కల్యాణమండపం, పెట్రోల్ బంకులకు అనుకూలం) @ 10 CR PA నెగోషియబుల్ డైరెక్ట్ పార్టీ సంప్రదించండి. ఫోన్: 87126 57272 [V- 1755]

SHOP FOR SALE

■ 3 షాపులు అమ్మబడును. దాబాగార్డెన్స్ APTRONIX (Apple) మొబైల్ షాప్ ఆనుకొని ఉన్న ఇల్లును షాపులుగా మార్చి అమ్మబడును. ఫోన్: 99637 93297 [V-775216]

SITE FOR SALE

■ భోగాపురం నేషనల్ హైవేకి అర కిలోమీటర్ దూరంలో 500 గజాలు చొప్పున W/F, మొత్తం 2 బిట్లు ఇల్లు స్థలాలు కలవు. గజం : రూ. 6350/-, నో బ్రోకింగ్, స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ కష్టమర్లు మాత్రమే. భవాని : 81436 04109 [V-1517]

SHOP / RENT

■ Shops for Rent in Highway Facing Building. Ph : 97018 02922 [V-776760]

TO-LET

■ Commercial space 1475 Sft for Rent @ Siripuram & 1125 Sft, 3 BHK Flat for Rent / Sale @ VUDA Apts. Marripalem, NH-5 Rd. Ph : 93474 29612 [V- 775169]

R/E WANTED

■ షీలానగర్ నుండి కూర్మన్నపాలెం వరకు డెవలప్‌మెంట్ సైట్స్ కావలెను. ఉడా & ప్రైవేట్ సైట్స్ క్లియర్ టైటిల్ కలిగియుండాలి. ఫోన్ : 81213 99496. [V- 2215]

Services

BUSINESS OFFER

■ ఇంటి నుండే PT/FT మీ పనికి ఆటంకం లేకుండా పనిచేసుకుంటూ సంపాదించుకోండి. (విద్యార్థులు / ఉద్యోగస్తులు / నిరుద్యోగులు / రిటైర్డ్ పర్సన్స్ / గృహిణులు / వ్యాపారస్తులు. ఫోన్: 94948 83671 [V- 776818]

■ పర్మినెంట్ బిజినెస్ వన్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

■ స్త్రీ/పు, చిన్నపెట్టుబడితో మీ ఆఫీసు /ఇంటివద్దే బిజినెస్ పాయింట్/ కుటీర పరిశ్రమల ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ జీతం+ ప్రాఫిట్ షేరింగ్ పొందండి! Ph: 8125560879/ 7013544075 [H-792984]

CHANGE OF SURNAME & NAME
I, **KALLEMPUDI DWARAKANATH** S/o Kallempudi Govinda Rao, resident of D.No. 11-275/12, Flat No. 313, Sai Homes, ramakrishna Nagar, Gopalapatnam, Visakhapatnam, Andhra Pradesh, PIN 530027. Changing my name from **KILLAMPUDI DWARAKANTH** (Old Name) to **KALLEMPUDI DWARAKANATH** (New Name). Henceforth i am being called as **KALLEMPUDI DWARAKANATH** (New Name) for all purpose.

■ Invest small amount in trading company and get daily returns : 8317689472 [H-796751]

BEAUTY PARLOUR

■ లా ఫెమినాశ్రీ బ్యూటీ క్లినిక్ NAD కొత్త రోడ్, నెలకి 30,000/- సంపాదించే బ్యూటీ పార్లర్ కోర్సు ఉచితంగా నేర్పబడును. ఫోన్ : 99890 73102 [V- 777000]

GOLD LOANS

■ SK Gold Takeover లోన్స్ : 5 లక్షలు ఆపైన తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని బ్యాంకు / గోల్డ్ ఫైనాన్స్ / కోపరేటివ్ బ్యాంక్ నుంచి విడిపించి ఇంకొక బ్యాంక్ లో 72 పైసలు వడ్డీకి గ్రాముకి రూ. 4300 ఇప్పిస్తూ వడ్డీ కూడా సంవత్సరం వరకు కట్టకుండా లోను ఏర్పాటు చేయబడును. వ్యవసాయం ఉన్నట్లు ఆధారాలు అవసరం లేదు. @ 77021 54154 [V- 10268]

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4132]

HEALTH CARE

■ మద్యపానం మానేయడం ఎలా ? బరువు పెరుగుటకు జాయింట్‌పెయిన్స్, షుగర్, ఆస్తమాకు. విశాఖపట్నం : హోటల్ దాక్షాయణి, చావుల మదుం జంక్షన్ రైల్వేస్టేషన్ రోడ్ ప్రతినెల 5, 19 తేదీల్లో మందులు. [V- 2552]

OLD AGE HOME

■ డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం- విశాఖ. ఫోన్ : 93921 74471 / 72 [V- 1754]

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 775168]

■ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి, పేషెంట్స్‌కి మీ ఇంటివద్దకే సేవలు 24 గం॥ డాక్టర్, ఆయా, నర్సులతో సర్వీస్ చేయించబడును. ఫోన్ : 63026 88306 [V- 613]

■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన వున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 98487 99968 [V-11434]

■ మధురవాడలో వృద్ధుల సేవలకై కొత్తగా నిర్మించిన వృద్ధాశ్రమం, మంచాన ఉన్న వారికి ఆధునిక వసతులు, డాక్టర్స్, ఆయాలు సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. AC, నాన్ AC, ఎటాచ్‌డ్ బాత్‌రూమ్స్. సంప్ర : 99857 19292 [V- 11484]

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1756]

Wanted

■ Wanted Female Bank Staff for operations manager, Receptionist computer Operator, Digital marketing manager, Qlf : Degree, B.Tech, MBA, in any Stream Age : 19 to 25 Years, Sal : 15k to 20k Freshers can also apply & Wanted Tution Teacher for 4th Std. KID. FREE TRAINING & JOB, FREE FOOD & ACCOMMODITION. will be provide. Ph : 79977 85444 [V-776997]

■ గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ (Female) కావలెను. వెంటనే సంప్రదించండి. ఫోన్ : 98485 77745, 96666 94545 [V- 778237]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781923]

■ మా సంస్థలో వైజాగ్ రాయ్‌నగర్‌లో సెక్యూరిటీ గార్డులు 25 మంది, 45 సం॥లోపు వారు కావలెను. Qly: 10th, 12 గం. డ్యూటీ, జీతం: 14,700/- వీక్లీ ఆఫ్, ఉచిత భోజనం. సంప్ర॥ ✆ 70939 31732, 63091 17778 [B-1193821]

■ Wanted Telecaller & Executive with Collection Experience. Contact : 93472 35336 [V- 1518]

■ ఫర్నిచర్ డెలివరీ ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. (జీతం : 16000/-) & హెల్పర్స్, సూపర్‌వైజర్ కావలెను. ఫోన్ : 77299 49079. [V- 10270]

■ ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు కుకింగ్ మరియు క్లీనింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్ : 97423 91059 [V- 2221]

■ Wanted Sales boy to work in Medical Shop. 10th, Inter, Degree Pass / Fail at Gajuwaka. Ph : 93939 42367 [V- 780467]

■ Wanted Teachers to teach Maths & Telugu for classes 1 to 5th (E.M) & pre-primary teachers. Sal : Neg. contact : Sri Gayatri Vidyanilayam, Behind RTC Depot, Maddilapalem. Ph : 92466 12798, 92467 42789 [V- 36458]

■ అగనంపూడి అపార్ట్‌మెంట్ నందు ఫ్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు Female ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ కావలెను మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కూడా. మంచిజీతం + వసతి ఇవ్వబడును. ఫోన్ : 77804 59699 [V- 4043]

■ Wanted Exp. Teachers for Eng., Hin, Mat, Phy, Soc From 6th to 10th & Lady Teachers for 1st to 5th - Mat, Eng, LKG, UKG School in Akkayyapalem. Ph : 99590 94720 [V- 775171]

■ ప్రముఖ బ్యూటీసెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥ల లోపు ఫీమేల్ హెల్పర్స్ కావలెను. Qlf : ఇంటర్, Sal : 18,000/-. విశాఖపట్నం. అనుభవం అవసరం లేదు. ఫోన్ : 73961 15231 [V- 775170]

■ D.T.P (T/E) Computer operators Telecallers, Receptionist, Mrk. Executives, Office Boys, Age : 25 to 50 Yrs. ఏ బాదర బందీలేని మహిళలకు ప్రాధాన్యత. ఫోన్ : 83417 91071 [V- 3657]

■ రైల్వే స్టేషన్‌లో హౌస్‌కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డులు, పెట్రోల్ బంక్ బాయ్స్, ITI, డిప్లమో, CNC, కారు డ్రైవర్లు, ఫీల్డ్ సూపర్‌వైజర్ కావలెను. RSR, Vizag. వాట్సాప్ : 77029 59468 [V- 456]

■ ప్రముఖ వాటర్ ప్యూరిఫైయర్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు కాలెను. జీతం : 30K. ఫోన్ : 79897 36700, 96188 04609 [V- 775208]

■ ఉచిత నైపుణ్యం Cartification కోర్సులకు దరఖాస్తులు. Fire & Safety, Industrial Welding / Fitter, Fabricator కోర్సులో, 10th to డిగ్రీ వరకు విద్యార్హత పాటు ఉద్యోగం కల్పించబడును. ఫోన్ : 91548 04272, 85559 29179, 90595 36243 [V-775212]

■ కష్టపడేతత్వం, ఎదగాలనే తపనవున్న వారికి అద్భుత అవకాశం. మీ నిత్యవసరాల ఖర్చు ద్వారా అధిక ఆదాయం పొందగలరు. ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణులు, స్టూడెంట్స్ పార్ట్/ఫుల్‌టైం అవకాశం. శాలరీ + ఇన్సెంటివ్స్ కలవు. ఫోన్ : 73863 48348 [V- 5636]

CHANGE OF NAME
I, **PONNADA RATNAKUMARI** W/o Babul Rao Koona, Resident at D.No.4-5, Sundar Nagar, Old Dairy Farm, Visakhapatnam-530040. Have Changing my Name from **PONNADA RATHNA KUMARI** (Old Name) to **PONNADA RATNAKUMARI** (New Name). Henceforth after all my documents and correspondence will continue with my New Name **PONNADA RATNAKUMARI**

CHANGE OF NAME
I, **KOONA VARALAKSHMI** W/o Koona Venkata Rao, Resident at D.No.4-5, Sundar Nagar, Old Dairy Farm, Visakhapatnam-530040. Have Changing my Name from **SAMPATHARAO VARALAKSHIMI** (Old Name) to **KOONA VARALAKSHMI** (New Name). Henceforth after all my documents and correspondence will continue with my New Name **KOONA VARALAKSHMI**

■ Wanted Business Development Executive (Male/Female), Graduation with good communication skills. Minimum 2 years experience. Age limit below 40 years Send resumes to jobs@lancooverseas.com. Contact : +91 91543 64922 / 91 91543 64924 [V- 778239]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్‌బాయ్స్ (M) కావలెను. జీతం : 7,000/- ఫోన్ : 92462 34599 [V- 2220]

■ వైజాగ్ సాగర్‌నగర్ దగ్గర హాస్పిటల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 18 వేలు వరకు. 26 రోజులు డ్యూటీ. ఫోన్ : 88858 68111, 97051 56111 [V- 1768]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్‌వైవ్స్, Rtd., VRS, టీచర్స్ (M/F) కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V-2150]

■ Wanted Telecaller and Counsellor. Good Looking and Communication Skills Preferred Only Female. Salary : 7,000/- - 15,000/-. Contact : 91218 29272. [NA-10475]

■ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం. జీతం: 18k ఏజెంట్ కమీషన్ 3k ఫోన్: 9640258899, 9640468899 [H-786842]

■ WANTED ACCOUNTANT M/F Working knowledge in Tally ERP. For a shipping & Logistics Company in Vizag. Contact:9505939991. [HA-10030]

■ Wanted Tutors for MECH, ECE, EEE, CSE, CIVIL, CHEMICAL., MATHS, PHYSICS, CHEMISTRY. Cont: 9110723438 [G-6310]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.